
విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని విక్కిరాల పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులకు 5000 రూపాయల విలువగల నోట్ బుక్స్, కం బాక్స్, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్స్, ఒక జత చెప్పులు, పాఠశాలకు రూ.10000 విలువగల బీరువాను బహూకరించడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడీ సెంటర్ కు రూ.5000 విలువగల టేబుల్,చాపలు, పిల్లలకి చిన్న కుర్చీలు, కూడా ఇచ్చారు. విక్కిరాలపేట గ్రామ నివాసి గుండా బత్తిన పెద్దకోటయ్య నాగమ్మల ఆధ్వర్యంలో వారి కుమారులు గుండా బత్తిన కొండలరావు, గుండబత్తిన శ్రీనివాసులు, గుండా బత్తిన మార్కండేయులు, ఏజీఎం డెవలపర్స్ ఆధ్వర్యంలో బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మా తరఫున ఏ సమస్య వచ్చినా ఆదుకోవడానికి తాము ముందు ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ బడే సాహెబ్, సూపర్వైజర్ నీలాంబరి, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ రావినూతల సాల్మన్,గ్రామ పెద్దలు ఈపూరి చెంచు రాములు , గుండా బత్తిన నరసింహ, పిడమర్తి అబ్రహం లింకన్, రాకేష్, పాల్గొన్నారు.

పేదల భూములపై పెద్దల కన్ను..!

- నిరుపేదలు 40 ఏళ్లుగా సాగు
- రెవెన్యూ అధికారుల నోటీసులు జారీ
- నేడు స్వాధీనానికి సన్నాహాలు

నిరుపేదలు రెక్కాడితే గాని డొక్కాడని అభాగ్యులు..భూమి తప్ప మరో విషయం తెలియని భూమి పుత్రులు...పెద్దల భూముల్లో పొలం పనులు చేస్తూ, నాలుగు మెతుకులు తినే అభాగ్యులు... తాతలు, తండ్రులు...ముళ్లపొదలు, రాళ్లు, రప్పలను చదును చేసుకున్నారు... 40 సంవత్సరాల నుంచి అక్కడ ఎస్‌సి, ఎస్‌టి, బిసి నిరుపేదలు ఆ భూముల్లో నిమ్మచెట్లు వేసుకొని జీవిస్తున్నారు..సెంటు భూమి లేని వారికి అదే దిక్కు... ఇటీవల కాలంలో అక్కడ భూములకు రెక్కలొచ్చాయి..మైనింగ్ పేరుతో కోట్ల వ్యాపారాలు సాగుతున్నాయి.. ఇలాంటి సమయంలో ఇంత ఖరీదైన భూమి పేదలకు అవసరమా అని ఓ అధికారపార్టీ నేత భావించారు. ప్రభుత్వ భూమిని కొందరు అక్రమించి వ్యవసాయం చేస్తున్నారని అధికారులకు ఆర్నెల్ల క్రితం గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందగానే రెవెన్యూ అధికారులు స్పందించారు. వెంటనే ప్రభుత్వ భూములు ఖాళీచేసి వెళ్లిపోవాలని నోటీసులు అంటించారు. నేడు నిమ్మ చెట్లు తొలగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మైనింగ్ 'మనీ' కొండ సైదాపురం. ఒకప్పుడు ఇక్కడ భూములకు పెద్దగా డిమాండ్ లేదు. వర్షాలు వస్తేనే సాగు చేసేవారు. ఇటీవల కాలంలో మైనింగ్‌కు డిమాండ్ పెరగడంతో ఇక్కడ భూములు ఎక్కడా లేని గిరాకీ ఏర్పడింది. ఒక్క సెంటు భూమి ఉన్నా లక్షాధికారే.. సైదాపురం మండలం, మొలకలపూండ్ల రెవెన్యూ పరిధిలోని గద్దలతిప్ప ప్రాంతం కమ్మవారిపాళెం గ్రామం పరిధిలో 114 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. కంపచెట్లు, గుట్టలు, రాళ్ల రప్పలు ఉన్న భూముల్లో 40 సంవత్సరాల క్రితం అక్కడ నిరుపేదలైన గిరిజనులు, ఎస్‌సిలు, బిసిలు చదును చేసి సాగుచేసుకున్నారు. ఒకొక్కరు 50 సెంట్లు, ఎకరా చొప్పున సాగుచేసుకుంటున్నారు.



నిమ్మ సాగు చేస్తున్న చెట్లు

నిమ్మచెట్లు పెంచుకుంటూ, కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఇప్పటి వరకు సాఫీగానే సాగిపోయింది. ఇటీవల కాలంలో మైనింగ్ మాఫియా ఇక్కడ వాలిపోయింది. అక్కడ దొరికే తెల్లబంగారానికి విదేశాల్లో మంచి గిరాకీ రావడంతో పెద్దల కన్ను ఆ భూములపై పడింది. రెవెన్యూ అధికారులు మైనింగ్ కోసం 35 ఎకరాలు పేదల నుంచి తీసుకున్నారు. ఇప్పుడు పేదల చేతుల్లోని ఈ భూమిని వారికి దక్కకుండా అధికారపార్టీ నేత ఒకరు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎక్కడైనా నిరుపేదలు, గిరిజనులు, దళితులు భూమి సాగుచేసుకుంటే అది వారికే అధికారం కల్పించడానికి రెవెన్యూ అధికారులు చూస్తారు. కమ్మవారిపాళెం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు నాయుడు ఇటీవల గ్రీవెన్స్‌డేలో రెవెన్యూ అదికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలం కొందరు అక్రమించుకున్నారని, స్వాధీనం చేసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఎన్నిసార్లు అర్జీలిచ్చినా స్పందించని రెవెన్యూ అదికారులు ఈ కేసులో ఆఘమేఘాలపై స్పందిస్తున్నారు. ప్రభుత్వ భూమిని ఖాళీ చేయాలని సైదాపురం తహశీల్దారు సుభద్ర నోటీసులు జారీ చేశారు. దీంతో ఆ ప్రాంతంలోని గిరిజనులు, ఎస్‌సి, తమ పొట్టగొట్టొదని వేడుకున్నా అధికారుల పట్టించుకోవడం లేదు. మాకు ఆ భూమే ఆధారం కాపాడండి అంటూ ఇటీవల గిరిజనులు కలిసి వేడుకున్నారు. రెవెన్యూ అధికారులు మాత్రం ఈ భూమిని స్వాధీనం చేసుకోడానికి సిద్ధమయ్యారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వం భవనాలు కట్టే పరిస్థితులు లేవు. పేదల నుంచి భూమి స్వాధీనం చేసుకొని మైనింగ్ దందా చేస్తే అధికారపార్టీ నేతలకు అప్పగించడానికే ఇలా చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. నేడు నిమ్మచెట్లు తొలగించి, భూములు స్వాధీనం చేసుకోడానికి రెవెన్యూ అధికారులు సిద్ధమయ్యారు. గిరిజనులు ఆందోళనకు పిలుపు నిచ్చారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని పేదలకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు..

మా కుటుంబానికి భూమే ఆధారం

యాటగిరి రమణమ్మ



మా కుటుంబానికి ఈ భూమే ఆధారం. ఎన్నో ఏళ్ల నుంచి నిమ్మచెట్లు సాగు చేసు కుంటున్నాం. మా భూములు తీసుకోడానికి అధికా రులు, పల్లెటి వెంకటేశ్వర్లు మాపై ఒత్తిడి తెస్తున్నారు. మూడు నెలల క్రితం నా కుమారుడు ఈ విషయంలో పురుగు మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఎంఎల్‌ఎ కురుగుండ్ల రామకృష్ణ ఈ భూములకు పట్టాలిప్తామని చెబుతున్నారు. మరో వైపు అధికారులు, కొందరు నాయకులు ఇలా వేధిస్తున్నారు. మాకు న్యాయం చేయండి.

భూమి లేకుంటే చనిపోతాం

ఉబ్బర కృష్ణమ్మ



మాకు , కుటుంబానికి భూమే ఆధారం. ఈ భూమి లేకపోతే జీవించలేం. బలవంతంగా భూములు తీసుకోవాలనుకుంటే ముందు మా ప్రాణాలు తీసుకొని, తరువాత భూమి తీసుకోండి. ఎవరో ఒకరు ఫిర్యాదు చేస్తే పేదలకు అన్యాయం చేస్తారా.. ఎక్కడైనా గిరిజనులు దీర్ఘకాలం సాగుచేసుకుంటే పట్టాలు ఇవ్వడం చూశాం. ఇలా లాక్కోవాలను కోవడం ఇక్కడే చూస్తున్నాం. మా ప్రాణాలు పోయినా మా భూములు వదులుకోం.



విచారణ అనంతరం బయటకు వస్తున్న ప్రసన్న

డిఎస్‌పి ఎదుట 'ప్రసన్న'హాజరు..

ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలపై కేసు

3 గంటల పాటు విచారణ

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి డిఎస్‌పి జి. శ్రీనివాసరావు ఎదుట హాజరయ్యారు. ఇటీవల కోవూరులో ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయంలో అక్కడ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. గురువారం ఉదయం కోవూరు స్టేషన్‌లో విచారణకు హాజరు కావాల్సిఉంది. అక్కడ జనం వచ్చి ఇబ్బందులు పెడతారని గ్రహించిన పోలీసులు నెల్లూరు నగరంలోని మూలాపేటలోని డిఎస్‌పి కార్యాలయానికి పిలిచారు. ఉదయం 10 గంటలకు ప్రసన్నకుమార్‌రెడ్డి తన లాయర్లతో డిఎస్‌పి ఎదుట హాజరయ్యారు. పోలీసు అధికారులు 40 ప్రశ్నల పత్రాన్ని ఆయనకు అందించినట్లు తెలిసింది. దీనికి ఆయన స్వయంగా రిపోర్టు రాసి అందజేశారు. మూడు గంటల పాటు పోలీసులు ఎదుట హాజరై, వారు అడిగిన ప్రశ్నలకు జవాబు ఇచ్చారు. అనంతరం మీడియా ముందుకొచ్చి జరిగిన విషయాన్ని ప్రసన్న తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ఆయన అబిమానులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున డిఎస్‌పి కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఎంఎల్‌సిలు పి. చంద్రశేఖర్‌రెడ్డి, మేరిగ మురళీధర్‌లు ఆయనకు మద్దతుగా వచ్చి కలిసివెళ్లారు. విచారణ సమయంలో కోవూరు సిఐ సుధాకర్‌రెడ్డి, వెంకటాచలం సిఐ సుబ్బరావు ఉన్నారు.

నేడు మాజీమంత్రి 'అనిల్' హాజరు..!

కోవూరు ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి పై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో ఆ రోజు కోవూరు సభలో పాల్గొన్న మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇటీవల ఎస్‌ఐ రంగనాథ్‌గౌడ్ అనిల్ ఇంటి వద్ద నోటీసులు అంటించి వెళ్లారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అనిల్‌కుమార్ యాదవ్ డిఎస్‌పి ఎదుట హాజరుకానున్నారు. ఆయనను నెల్లూరులో విచారిస్తా, కోవూరుకు రమ్మంటారా తెలియడం లేదు. స్థానికంగా డిఎస్‌పి ఆఫీసులో చేస్తే ఆయన అనుచరులు ఎక్కువ మంది వచ్చి ఇబ్బందులు కలిగే అవకాశం ఉండడంతో కోవూరు తీసుకెళతారనే అనుమానం ఉంది.

కాంట్రాక్టర్ల జేబులు నింపుతున్న కూటమి ప్రభుత్వం

- వినూత్న రీతిలో నిరసన



మోకాళ్లపై వినూత్నంగా నిరసన తెలుపుతున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు :కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి పారిశుధ్య పనులను కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు టెండర్లను ఆహ్వానించి కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకు పనిచేస్తుందని, 9వ డివిజన్‌లో పారిశుధ్యపనులు కాంట్రాక్టర్లకు అప్పగించే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు వినూత్న రీతిలో గాంధీబొమ్మ సెంటర్‌లో మోకాళ్లపై నిలుచొని ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె 10వ రోజులో భాగంగా శుక్రవారం నగరంలోని స్వతంత్ర పార్క్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు నిరసన ర్యాలీ అనంతరం గాంధీ బొమ్మ ఎదుట మోకాళ్ళపై నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల కడుపులు కొట్టొద్దు - కాంట్రాక్టర్లకు మా పనులు అప్పచెప్పొద్దంటూ మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు రూరల్ ఉపాధ్యక్షులు కొండా ప్రసాద్‌లు మాట్లాడుతూ జీతాలు పెంచినా కార్మికులు సమ్మె చేయడం ఏమిటని ప్రజలు అనుకుంటున్నారని, వాస్తవానికి మునిసిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె జీతాలు పెంచమనే దాని కోసం కాదని, ప్రభుత్వం కాంట్రాక్టర్ల జేబులు నింపడం కోసం కార్మికుల పనులను కాంట్రాక్టర్లకు అప్పజెప్పే చర్యలను ఉపసంహరించుకోవాలని పోరాటం చేస్తున్నారన్నారు. మంచినీటి సరఫరా లో పనిచేస్తున్న కొంతమంది కార్మికులకు రూ. 3 వేలు మాత్రమే ప్రభుత్వం పెంచిందన్నారు. ఏళ్ల తరబడి నగర పాలక సంస్థలో అన్ని విభాగాలలో చాలీచాలని జీతాలతో పనిచేస్తూ ప్రజలకు సౌకర్యాలు అందించడంలో కార్మికులు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఏదో ఒక రోజు పర్మినెంట్ అయి తమకు మంచి రోజులు వస్తాయని ఆలోచనతో చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న కార్మికుల పనులను కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు ప్రభుత్వం టెండర్లు పిలవడంతో ఉన్న ఉపాధి, పని భద్రత కోల్పోతున్న పరిస్థితులలో విధిలేక నిరవధిక సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని నగరపాలక సంస్థ అధికారులకు , మంత్రిని కోరగా కార్మికుల పనులను కాంట్రాక్టర్లకు అప్పజెప్పడం ప్రభుత్వ విధానమని చెప్పడం దారుణమన్నారు.కార్మికుల కడుపులు కొట్టి కాంట్రాక్టర్ల జేబులు నింపే విధానాలు కూటమి ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు ప్రజలు ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతుని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కామాక్షమ్మ,సుజాతమ్మ, చంద్రమ్మ, భాగ్యమ్మ,కొండమ్మ వజ్రమ్మ,భారతి, లోకేష్ మనోజ్ శివ మట్టిపాటి శ్రీనివాసులు బాలు ముని మోహన్ బాబు షబ్బీర్ తాళ్లూరి రమేష్ ఆర్ ఎం సునీల్ కుమార్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కందిపాటి నరసయ్య మృతికి నివాళులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని పేడూరు సిపిఎం శాఖ సభ్యులు, మహిళా సంఘం అధ్యక్షురాలు రమణమ్మ భర్త కందిపాటి నరసయ్య (70) అనారోగ్యంతో ఈ నెల 24వ తేదీ మృతి చెందారు. ఆదివారం నరసయ్య అంత్యక్రియలు సిద్ధీపురం గ్రామంలో జరిగాయి. ఈ అంత్యక్రియల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అన్నపూర్ణమ్మ, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మస్తాన్ బి, మండలకార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, మండల కమిటీ సభ్యులు మారుబోయిన రాజా, మోచర్ల రాధయ్య, అజ్మా, జానకయ్య, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న రజకవృత్తిదారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కరయ్య

రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

-ఆగస్టు 25న కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు+రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయడంలో సబ్ కమిటీని ఏర్పాటు చేసి కాలయాపన చేస్తుందని ఎపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో రజక వృత్తిదారుల సంఘం నాయకులు నేరెళ్ల శ్రీనివాసులు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా మన్నూరు భాస్కరయ్య హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రజకులపై దాడులు ,దౌర్జన్యాలు, అక్రమ కేసులు విధివిగా జరుగుతున్నాయని వాటి నివారణకు రజక సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ,కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న హామీ అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న హామీల అమలుకు - ఆగస్టు 25న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాలు వద్ద ధర్నా చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన నిధులను రజకుల అభివద్ధికి ఖర్చు చేస్తామని పేర్కొందన్నారన్నారు. రజక లాండ్రీ వృత్తిదారులకు నెలకు 250 యూనిట్లు ఉచిత కరెంటు తెలంగాణ ప్రభుత్వం అమలు జరిపిన విధంగా అమలు చేస్తామని చేసిన వాగ్దానాలను అమలు జరుపుకుండగా కూటమి ప్రభుత్వం మాత్రం అమలు చేయడం లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రేకులకుంట అంకయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పందేటి సురేంద్ర, జిల్లా కోశాధికారి దేవరకొండ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు చిలకపాటి కొండయ్య, కోమటికుంట్ల కృష్ణ, కొత్తకోట వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బయ్య, బిట్రగుంట మస్తానయ్య, పొట్టే పాలెం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వడ్డెర వృత్తిదారుల రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్

నగరంలో 27,28 తేదీల్లో వడ్డెర వృత్తిదారుల ప్రథమ రాష్ట్ర మహాసభలు

ప్రజాశక్తి-నెల్లూరు:ఈ నెల 27,28 తేదీల్లో రెండు రోజుల పాటు వడ్డెర వృత్తిదారుల ప్రథమ రాష్ట్ర మహాసభలు నగరంలోని ఏనుగు సుందర్‌రామిరెడ్డి రోటరీ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ తెలిపారు. శుక్రవారం స్థానిక మినీ బైపాస్ రోడ్ జ్యోతిరావు పూలే బొమ్మ సమీపంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో నిర్వహిస్తున్న వడ్డెర వృత్తిదాల సంఘం ప్రథమ రాష్ట్ర మహాసభలను జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో వడ్డెర వృత్తిదారులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చాడు. మహాసభలు ప్రారంభోత్సవం సందర్భంగా 27వ తేదిన విఆర్‌సి సెంటర్ నుంచి ఆర్‌టిసి బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి వడ్డెర వృత్తి దారుల సంఘం నాయకులు హాజరు కానున్న నేపథ్యంలో జిల్లాలో ఉన్న వడ్డెరలు అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయడమే కార్యకర్తల ప్రథమ కర్తవ్యమన్నారు. సమావేశంలో వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోటకొండ వెంకటేష్, గౌరవ అధ్యక్షులు బెల్లంకొండ వెంకయ్య, కార్యదర్శి బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు, కోశాధికారి మల్లి నాగార్జున, నాయకులు కృష్ణయ్య, బత్తల ప్రసాద్ పాల్గొన్నారు.

కరేడు గ్రామ సభ తీర్మానం అమలు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు: ఇండోసోల్ కంపెనీ నిర్మాణం కోసం ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేయాలని, జూలై 4వ తేదీన నిర్వహించిన కరేడు గ్రామ సభ తీర్మానాన్ని అమలు చేయాలని కోరుతూ వామపక్షపార్టీల నాయకులు ఆర్‌డిఒ ఎస్‌కె హుస్సేన్ బాషాకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం కరేడు ప్రాంతంలో భూసేకరణకు ప్రజాభిప్రాయ సేకరణ చేసేందుకు రెండవ సారి గ్రామ సభ నిర్వహించాలని తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలంటూ వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఆర్‌డిఓను కలిసిన అనంతరం మీడియాతో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో ఇండోసోల్ సోలార్ పరిశ్రమ స్థాపన కోసం 8348 ఎకరాల రైతు భూమి అవసరమంటూ కూటమి ప్రభుత్వం జూన్ 21న నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఈ సమాచారం తెలిసిన రైతులు,కూలీలు, మత్స్యకారులు, యానాదులు, దళితులు సుమారు 4 వేల మంది జాతీయ రహదారిని దిగ్బంధనం చేశారన్నారు. అదే విధంగా జూలై 4న జిల్లా అధికారులు నిర్వహించిన గ్రామ సభలో ఈ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు గ్రామంలో ఒక్క సెంటు భూమి అయినా ఇచ్చేది లేదని ప్రజలు తేల్చిచెప్పారన్నారు.3500 మంది రైతులు తమ పంటపొలాలను, నివాస స్థలాలను ఇచ్చేది లేదంటూ అర్జీలు అందజేశారన్నారు. ఇండోసోల్ పరిశ్రమ స్థాపనకు విడుదల చేసిన నోటిఫికేషన్ ఉపసంహరించాకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌యుసిఐ (సి) నాయకులు వాకాటి మల్లికార్జున తదితరులున్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు నగరం

ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో ఇండోసోల్ కంపెనీ నిర్మాణానికై, ప్రభుత్వం మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ చేయడం విరుద్ధమని, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్.షాన్ వాజ్, గంగపట్నం రమణయ్యలు అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక సంతపేటలోని సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో ఒకసారి భూ సేకరణకై ప్రజాభిప్రాయ సేకరణ, గ్రామ సభలను ప్రభుత్వం నిర్వహించిందని తెలిపారు. తక్షణమే కరేడు భూ సేకరణ కార్యక్రమాన్ని విరమించుకొని, రైతులను ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అదాని పోర్టులో మెరుపు సమ్మె...!

స్తంభించిన రవాణా

పోరాటానికి తలొగ్గిన యాజమాన్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :అదాని కృష్ణపట్నం పోర్టులో కార్మికులు మెరుపు సమ్మె చేశారు. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నా తమకు న్యాయంగా అందాల్సిన జీతాలు అందడం లేదంటూ ఈనెల 23 మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 2 గంటల వరకు సమ్మె నిర్వహించినట్లు తెలిసింది. పోర్టులోని డ్రైవర్లు, ఆపరేటర్లు, లోడర్ మిషన్ ఆపరేటర్లు మొత్తం ఒక్కసారిగా సమ్మెలోకి వెళ్లారు. అదాని పోర్టుగా మారిన తరువాత కార్మికులు ఇలా చేయడం ఇదే ప్రథమం. కార్మికులు 8 గంటలు పనిచేయాల్సి ఉండగా, ఇక్కడ 12 గంటలు చేయిస్తున్నారు. జీతాలు సరిగా ఇవ్వడం లేదు. కొత్తగా వచ్చిన కార్మికులకు రూ.19 వేల నుంచి ఇస్తుండగా, సీనియర్‌కు కొంత పెంచి ఇస్తున్నారు. ఎప్పటి నుంచో తమకు జీతాలు న్యాయబద్ధంగా ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు. యాజమాన్యం పట్టించుకోకపోవడంతో మెరుపు సమ్మెకు కార్మికులు దిగినట్లు తెలిసింది. ఈ సమ్మెతో పోర్టులో కార్యకలాపాలు పూర్తిగా స్తంభించాయి. లారీలు, ఓడలు, రైళ్లు అన్ని ఎక్కడికక్కడే నిలిచిపోయినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న యాజమాన్యం కార్మికులతో చర్చలు జరిపింది. జరిగిన ఒప్పందం ప్రకారం అందరి కార్మికులు రూ.3000 జీతం ఇంక్రిమెంట్‌గా పెంచుతున్నట్లు ప్రకటించారు. దీంతో కార్మికులకు సమ్మె విరమించారు. కార్మికులు తమ న్యాయమైన సమస్యపై పోరాటం చేసి విజయం సాధించారని సిఐటియు కృష్ణపట్నం పోర్టు క్లస్టర్ కమిటీ కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, అధ్యక్షులు గడ్డం అంకయ్య అభినందనలు తెలిపారు.అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని భవిష్యత్తులోనూ పోరాడి సాధించుకోవాలని కోరారు.



ఆర్‌ఎస్‌కె సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - లింగసముద్రం: మండలంలోని వెంగళాపురం సమీపంలో శిక్షణలో భాగంగా శుక్రవారం రెండవ రోజు క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరిగింది. పురుగు మందులు లేని ప్రకృతి వ్యవసాయం అందరూ రైతులు నిర్వహించాలని అధిక దిగుబడులు సాధించాలి ఈ వ్యవసాయం విధానాలపై ఆర్.ఎస్.కె సిబ్బందికి 3 రోజులు శిక్షణా కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం విభాగం వారు ఏడిఏ శేషారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండలాల ఆర్.ఎస్.కె సిబ్బంది, ఏ డి ఏ శేషారెడ్డి, మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్, గీత,అబ్దుల్ రహీం, తదితరులు పాల్గొన్నారు.

కొలతల ప్రకారం పనులు చేయాలి

ప్రజాశక్తి- లింగసముద్రం:కొలతల ప్రకారం పనులు చేయాలని, సమయానికి పనికి రావాలని,ఒకరి బదులు మరొకరు రాకూడదని ఎంపీడీఓ కట్ట శ్రీనివాసులు చెప్పారు. శుక్రవారం మండలంలోని యర్రారెడ్డిపాలెం పంచాయతీ లో జరుగు చున్న ఉపాధి హామీ పనులను పరిశీలిం చారు.కొలతల ప్రకారము పనిచేయాలని కూలీలు వివరించారు.పనికి తగిన వేతనం పొందే విధంగా కూలీలకు అవగాహన కల్పించాలని క్షేత్ర సహాయకులకు, టెక్నికల్ అసిస్టెంట్లకు సూచించారు.

వాటర్ క్యాన్స్ పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు:శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులు, దాతల సహకారంతో గత రెండు రోజులుగా కళవళ్ళ, వెంకటాద్రిపాలెం, మదన గోపాలపురం, ఓగూరు ఆది ఆంధ్ర కాలనీ, శ్రీరంగరాజపురం గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు కూలింగ్ వాటర్ క్యాన్ లను అందజేశారు. కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, కోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కొల్లు పార్ధసారథి

హామీలను నెరవేస్తున్న కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి-నెల్లూరు+ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, ప్రజల ముందుకు ధైర్యంగా వెళుతున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి చెప్పారు. శుక్రవారం రూరల్ నియోజకవర్గం పరిధిలో 17వ డివిజన్ వడ్డిపాలెంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి రెడ్డి శ్రీధర్ రెడ్డి తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ. 85 లక్షలతో సిమెంట్ రోడ్డు, బీటీ రోడ్డు, పైపులైన్, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పార్థసారథి హాజరవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పొట్టే పాలెం కలుజు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి రూ.6 కోట్లు మంజూరు చేయించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి పార్థసారథిని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కరేడుకు అండగా ఉంటాం



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి జూపూడి

ప్రజాశక్తి-ఉలవపాడు:కరేడులో జరుగుతోన్న భూ పోరాటానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ జూపూడి.ప్రభాకర్ రావు పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం కరేడు పంచాయతీలోని రామకృష్ణాపురం, ఉప్పరపాలెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రామకృష్ణాపురం, ఉప్పరపాలెం భూములు, ఇళ్లు కోల్పోతున్న కాలనీల వాసులతో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక స్పష్టమైన స్టాండ్ తీసుకుందన్నారు. ప్రయివేటీకరణకు తాము వ్యతిరేకించడం లేదన్నారు. అనేక వేల లక్షల ఎకరాల బీడు భూములు, వ్యవసాయానికి పనికిరాని భూములు వదులుకొని మూడు పంటలు పండే వ్యవసాయ భూములు ఎందుకు తీసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా గిరిజన కాలనీలో మహిళా మాకు ఎవరి అండదండలు వద్దని ఎవరి దయాదాక్షల మీద మేము బతకడం లేదని..ఒక వృద్ధ గిరిజన మహిళ మీరు మమ్మల్ని డబ్బులతో కొనే ప్రయత్నం చేస్తున్నారని మా గ్రామంలో వీచే స్వచ్ఛ మైన గాలి మీరు ఇవ్వగలరా అని సూటిగా ప్రశ్నించిందని ఆయన సభాముఖంగా తెలిపారు. మీరు చేసేఉద్యమానికి సంఘీభావంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు సోదరులు, ప్రజా సంఘాలు అందరూ సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమం ప్రయివేటు భూసేకరణ ఉద్యమ నేత మిరియం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ధనకోటేశ్వరరావు, టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి, గ్రామ అధ్యక్షులు సీతారామిరెడ్డి, కరేడు గ్రామ నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు: ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టివిఎన్ లక్ష్మీ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణం లోని టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రహదారి భద్రతపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై అవగాహన కలిగిఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు ఘనంగా తగ్గించవచ్చని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.కార్యక్రమంలో భాగంగా టిఆర్ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏం రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవడం అనేది చాలా మంచి ఉద్దేశమన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, రవాణా శాఖ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు: పాలపిట్ట దీర్ఘ కావ్యం మహాకవి జాషువా రచించిన గబ్బిలంతో పోల్చదగినది అని రిటైర్డ్ ప్రొఫెసర్ అబ్దుల్ నూర్ బాషా అన్నారు. ఒంగోలులో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో పాలపిట్ట దీర్ఘకావ్య పుస్తకాన్ని మాజీ ఎమ్మెల్సీ జెల్లీ విల్సన్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా అబ్దుల్ నూర్ బాషా మాట్లాడుతూ రచయిత ముప్పవరపు కిషోర్ నాకు కావ్యం అందించినప్పుడు పాలపిట్ట అని పేరు ఎందుకు పెట్టారు అని ఆలోచించాను. తరువాత మహాకవి విశ్వ నరుడు గుర్రం జాషువా అంటరానితనాన్ని అమానుషత్వాన్ని ప్రశ్నిస్తూ రచించిన గబ్బిలంతో సరిపోల్చవచ్చని రచయిత సామాజిక కోణంలో విశ్లేషించిన తీరు ఆకర్షిస్తుందని అన్నారు.కావ్యం విమర్శకుల,విశ్లేషకుల ప్రశంసలు పొందటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రబ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ రాజేశ్వరరావు, తిరుమలరావు, మోహన్ రావు,హరి ప్రసాదు, చనమాల కోటేశ్వరరావు,కొంగర నరసింహా పంతులు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లూరు: మెయిన్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న భవిత విద్యా కేంద్రాన్ని నెల్లూరు జిల్లా సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబైల్ సింగ్ ఆఫీసర్ సీఎంఓ ఎం పెంచలయ్య శుక్రవారం తనిఖీ చేశారు భవిత విద్యా కేంద్రంలో విద్యార్థుల శాతం పెంచాలని ఆయన ఉపాధ్యాయులని ఆదేశించారు మెయిన్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.

విద్యార్థులు అర్థం చేసుకునేలా బోధించాలి

ప్రజాశక్తి-కందుకూరు:భవిత కేంద్రాలలోని విద్యార్థులు సులభంగా ఆకలింపు చేసుకునేలా బోధన చేయాలని సమగ్ర శిక్ష సహిత విద్య జిల్లా సమన్వయ కర్త , సీఎంఓ కె పెంచలయ్య సూచించారు. పట్టణంలోని ఇస్కాలవారివీధి మోడల్ ప్రైమరీ పాఠశాలలోని భవిత కేంద్రాన్ని ఎంఇఒ కె. సుబ్బారెడ్డి తో కలిసి శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవితా కేంద్రంలోని రికార్డులు, రిజిస్టర్లును వారు పరిశీలించారు. అనంతరం భవితా కేంద్రంలోని వికలాంగ విద్యార్థు లతో కొద్దిసేపు ముచ్చటించారు. .కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డి. కోటేశ్వరరావు, ఐఈఆర్టీ ఆర్. కోటేశ్వరరావు, సీఆర్ఎంటి ఎం. వెంకట రమణారెడ్డి, ఉపాధ్యాయులు, తల్లులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వియస్ అచ్యుతానందన్‌కు నివాళులు

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు పట్టణంలో సీతాపాలయ్య భవనంలో వియస్ అచ్యుతానందన్ చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మామిళ్లపల్లి మోహనరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 17యేళ్ల వయస్సులోనే ఉద్యమాలకు ఆకర్షితులై మరణించేంత వరకు ప్రజా సమస్యలపై పోరాటాలకు ఊపిరి పోశారన్నారు. దఫాలు అసెంబ్లీకి ఎన్నికై కేరళ ముఖ్యమంత్రిగా నిస్వార్థంగా సేవలను అందించారని ఆరు దశాబ్దాలుగా పార్టీలో పొలిట్ బ్యూరో సభ్యుడు నుండి రాష్ట్ర శాఖ కార్యదర్శిగా బాధ్యతలుగా పనిచేశారని కేరళ ఉన్న ప్రాయలర్ ఉద్యమంలో జైలుకు వెళ్లారని సిపిఎం ప్రముఖులు సుందరయ్య, జ్యోతిబసు, సీతారాం ఏచూరి, హరికృష్ణ సింగ్, నంబూద్రిపాద్ కలసి ఉద్యమాలలో పాల్గొని ఎలాంటి అవినీతి ఆరోపణ లేకుండా పనిచేశారన్నారు. ఆయన ఆశయాలను కార్యకర్తలుగా ముందుకు తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో జి.శేషయ్య, బుజ్జయ్య, సుబ్బారావు, అఫ్రోజ్, పెద్దన్న, సురేష్, మల్లికార్జునరెడ్డి, శివ, గోవర్ధన్, హరి, తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్ వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు: ఫారం ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని బిఎస్ఎన్ఎల్, తపాల రంగాలకు చెందిన పెన్షనర్లు పెన్షన్ వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నగరంలోని విఆర్‌సి సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. శుక్రవారం బిఎస్ఎన్ఎల్, తపాల రంగానికి చెందిన పెన్షనర్లు బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి వి.ఆర్.సి సెంటర్‌లోని డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం సెంటర్ వరకు మానవహారం కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం వెంటనే 8వ వేతన కమిటీని నియమిం చాలని డిమాండ్ చేశారు. టి.నాగేశ్వరరావు, కె.సూర్య నారాయణ, ఏ.జాన్‌ఆంటోని, జి.చంద్రమౌళి, కె.శేఖర్‌బాబు, పి.రామయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.

పారిశుధ్య నిర్వహణకు గ్రీన్ అంబాసిడర్లు



ప్రజాశక్తి-అనంతసాగరం : జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణకు గ్రీన్ అంబాసిడర్లను నియమించామని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని డివిపల్లి-1 గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి గ్రీన్ అంబాసిడర్లకు వేతనం చెల్లించే విధంగా పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశించారని, గ్రామపంచాయతీ సర్పంచుల సహకారంతో పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీలను పరిశుభ్రమైన పంచాయతీలుగా తీర్చిదిద్దాలన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు



ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ స్థలాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని బోగోలు పంచాయతీ మాజీ సర్పంచ్, మండల టిడిపి సీనియర్ నాయకులు ప్యాట్రిక్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బోగోలు పంచాయతీ ఆఫీస్ నుండి పెద్ద బజారు సెంటర్ వరకు దుకాణదారులకు, ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కరపత్రాలు అందచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయబోయే పథకాలను వివరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుర్రి వెంకట్రావు, కొల్లు రవీంద్రబాబు, ఇజ్రాయిల్, దేవరాల తిరుపతి, శ్రీధర్, వెంకట్రావు, వీరభద్రు, వెంకటేశ్వర్లు, బాల్జీ, మహిళా నాయకురాలు పార్వతి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : క్రీడల్లో విద్యార్థులు రాణించాలని ఎంఇఒ ఎస్ వి నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని నరసాపురం యండిఎఫ్‌సి ఉన్నత పాఠశాలలో నూతన ఖోఖో క్రీడా మైదానాన్ని నెల్లూరు డివిజన్ యస్ వెంకటేశ్వర్లు నాయక్ ముఖ్య అతిథులుగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులు ముజీర్ సొంత నగదుతో రూ.15వేలు వెచ్చించి విద్యార్థులకు క్రీడామైదానం తయారు చేసి అందించడం అభినందనీయమన్నారు. ప్రతి ఉపాధ్యాయులు ముజీర్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులకు ఆసరాగా నిలవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తురిమెర్ల పంచాయతీలో గ్రామసభ



ప్రజాశక్తి-దగదర్తి : మండల పరిధిలోని తురిమెర్ల పంచాయతీలో సచివాలయంలో పలు సమస్యలపై శుక్రవారం తహశీల్దార్ వి.కృష్ణ గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పలు సమస్యలు ఉన్నాయని తెలపడంతో వాటి పరిష్కారానికి గ్రామసభను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. గ్రామసభలో సుమారు 50 అర్జీలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి రవికుమార్ చౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు అల్లం హనుమంతరావు, నాయకులు గుణం హరికిషోర్ రెడ్డి, ఆరిశ ప్రియాంక, వీఆర్ఓ నరేష్, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి ఆర్థికసాయం అందజేత



ప్రజాశక్తి-సంగం : ఆత్మకూరు నియోజకవర్గం సంగం మండలం వాసిలి గ్రామంలో ఉన్న నారా వెంకటేశ్వర్లు నందిని కుమార్తె రిషిత అనే మూడు సంవత్సరాల పాపకు లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసి నా పాపకు ప్రతినెలా రూ.20వేల నుంచి రూ.25 వేల ఖర్చు అవుతూ ఉన్నందువల్ల వారు హాస్పిటల్ కి వెళ్లేందుకు డబ్బులు కూడా లేవు అని శ్రీ గణేష్ సేవా మిత్ర ఫౌండేషన్ ని సహాయం కోసం వేడుకున్నారు. అందుకు స్పందించిన శ్రీ గణేష్ సేవా మిత్రమండలి ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం మిత్రుల సహకారంతో వారికి తక్షణ సహాయంగా అందరూ సహాయం చేసి రూ.65300 నగదును పాపకు నిత్యావసరమైన వస్తువులను నెల్లూరు నగరంలో 11వ డివిజన్లో ఉన్న వారి ఫౌండేషన్ ఆఫీసులో అందజేశారు. పాప త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గారు శ్రీధర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న పాపకి సహాయం చేసిన ప్రతిఒక్క దాతకి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఇంకా దయగల దాతలు ఆ కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కోవూరు ప్రసాద్, తరుణ్, కృష్ణ, పెంచల నివాస్, కిరణ్కుమార్, నిరుప, పాప తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పి4పై అవగాహన కల్పించాలి



ప్రజాశక్తి-అనంతసాగరం : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పి4 పథకంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో అత్యంత పేదరికంలో ఉన్న కుటుంబాలను గుర్తించి గ్రామాలలో ఆర్థికంగా స్థిరపడిన, ఇతరులకు సహాయపడే స్థితిలో ఉన్న వారిని గుర్తించి అటువంటి మార్గదర్శి కుటుంబాల ద్వారా నిరుపేద కుటుంబాలను అభివృద్ధిపై సహకరించాలనే ఈ పథకం ఉద్దేశమన్నారు. సమావేశంలో డిప్యూటీ ఎంపిడిఒ, కార్యాలయ ఎఒ, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కలుజులపై బ్రిడ్జిలు నిర్మించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టేపాళెం, ములుమూడి కలుజులపై బ్రిడ్జీలు వెంటనే నిర్మించాలని కోరుతూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పొట్టేపాలెంలోని కలుజు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా సెక్రెటేరియట్ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పొట్టేపాలెం కలుజు వద్ద నెల్లూరు చెరువులోని నీళ్లు పెన్నా నదిలోకి కలుజుపైన వేగంగా ప్రవహిస్తున్నందు వల్ల వాహనాలలో ప్రయాణించే ప్రయాణికులు పడిపోయి అనేక మందికి కాళ్లు, చేతులు విరిగి ఆసుపత్రుల పాలయ్యారన్నారు. సెల్‌ఫోన్లు, వాహనాలు కొట్టుకుపోయాయన్నారు. రాబోయేది వర్షాకాలం కనుక యుద్ధ ప్రాతిపదికన పొట్టేపాలెం, ములుమూడి గ్రామాల కలుజులపై బ్రిడ్జీలు నిర్మించాలని కోరారు. గతంలో నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పొట్టేపాలెం కలుజుపై అసెంబ్లీలో మాట్లాడినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. కాబట్టి వెంటనే బ్రిడ్జీ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ ధర్నా కార్యక్రమం మూడ్రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్, సిపిఎం సీనియర్ నాయకులు పొట్టేపాలెం చంద్రమౌళి, సిపిఎం బుచ్చి మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, ముత్యాల నాగయ్య, ఎడవల్లి రమణయ్య, ఐలు రాష్ట్ర కమిటీ సభ్యులు, న్యాయవాది పచ్చ కిరణ్, సిపిఎం మండల కమిటీ సభ్యులు జి.సుధీర్, అట్లా అనిల్, పాదర్తి నారాయణ, పాదర్తి మస్తానయ్య, పలిగిల రమణయ్య, వచూరు ప్రభాకర్, శ్రీపతి వెంకయ్య, శ్రీపతి దయాకర్, పోతంశెట్టి శ్రీనివాసులు, బిళ్ళ రఘు రామయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.



కలుజు వద్ద ధర్నా చేపడుతున్న సిపిఎం నాయకులు

మున్సిపల్ కార్మికుల పోరాటానికి ప్రజాసంఘాల మద్దతు

ప్రజాశక్తి-నెల్లూరు

మున్సిపల్ కార్మికుల పనులను ప్రయివేటు కాంట్రాక్టర్లకు ఇచ్చే టెండర్లు రద్దు చేయాలని జరుగుతోన్న పోరాటానికి ప్రజా సంఘాల మద్దతు ప్రకటించాయి. శుక్రవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో మున్సిపల్ కార్మికుల పనులను ప్రయివేటు కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు, పిలిచిన టెండర్స్ రద్దు చేయాలని పది రోజుల నుండి మున్సిపల్ కార్మికులు చేస్తోన్న పోరాటానికి పలు ప్రజా సంఘాలు మద్దతుగా పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించాయి. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు వారి పనులను ప్రయివేటు కాంట్రాక్టర్లకు అప్పగించరాదని చేస్తున్న పోరాటం న్యాయమైం దన్నారు. వ్యకాస జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదన్నారు. నేటి నుంచి నగరంలో జరిగే మున్సిపల్ పోరాటంలో ప్రజా సంఘాల నాయకులంతా వారి పోరాటానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి. శ్రీరాములు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి. శివకుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.పి. నరసింహ, ఎం.వి.రమణ, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రషీద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు



కరపత్రాలు అందజేస్తున్న మంత్రి పార్థసారథి, ఎంఎల్ఎ కాకర్ల సురేష్

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-వింజమూరు

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు శ్రీ కొల్లు పార్థసారది పేర్కొన్నారు. మండల కేంద్రమైన వింజమూరులో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయనతోపాటు ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ముందుగా మంత్రి, ఎంఎల్ఎలకు ప్రజలు ఘన స్వాగతం పలికి పూలమాల శాలువలతో సన్మానించారు. అనంతరం నాయకులు అందరూ కలిసి గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం యాదవ బజార్‌లో ఇంటింటి తెలుగుదేశంలో భాగంగా ప్రతి గడపగడపకు వెళ్లి వారితో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా.. లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పి చైర్మన్ చంచల బాబు యాదవ్, మండల కన్వీనర్ కూడా నర్సారెడ్డి, సిహెచ్ బయన్న, బిజెఎం వెంకట కృష్ణారెడ్డి, పొలిటికల్ మేనేజర్ ఎం చైతన్య, టిడిపి సీనియర్ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, గణపతి, సుదర్శన్ రెడ్డి, జూపల్లి రాజారావు, సుబ్బారెడ్డి, అంకినపల్లి ఓబుల్ రెడ్డి, కోడూరు నాగిరెడ్డి, ఆర్‌డిఒ వంశీకృష్ణ, తహశీల్దార్ హమీద్ భాషా, ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ ఎఇ డిఇ కలిగిన సిఐ వెంకట్ నారాయణ, ఎస్ఐ వీర ప్రతాప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ బాధ్యతలు స్వీకరణ



ప్రజాశక్తి వరికుంటపాడు : వరికుంటపాడు ఎంపిడిఒగా గోపి శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వింజమూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో డిప్యూటీ ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై వరికుంటపాడు ఎంపిడిఒగా రావడం జరిగిందన్నారు. ఇక్కడ ఇన్చార్జ్ ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులురెడ్డి యథాస్థానంలో వింజమూరు ఎంపిడిఒగా వెళ్లారు.

మనీస్కామ్ సూత్రధారి రామిరెడ్డే..

ప్రజాశక్తి-కావలి

అనంతార్ధ అసోసియేట్స్ మనీ స్కాంలో సూత్రధారి మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అని కావలి టిడిపి నాయకులు తెలిపారు. శుక్రవారం కావలి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, దావులూరి దేవకుమార్, బాల గురుస్వామి, దేవరకొండ శ్రీను, పద్మావతి శ్రీదేవి, తిరివీధి ప్రసాద్, జనసేన నాయకుడు సిద్ధు మాట్లాడారు. అనంతార్ధ అసోసియేట్స్ వ్యవస్థాపకులు, మనీ స్కామ్ ప్రధాన నిందితుడు సుభాని మాజీ ఎంఎల్ఎ ప్రతాప్‌రెడ్డికి కర్ణాటకలో పరిచయం కావడం, 2021లో కావలిలోని తన నివాసానికి సమీపంలో వ్యాపారం ప్రారంభించడానికి సహకారం అందించినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ఈ కంపెనీకి ఏజెంట్లుగా వైసిపి వాళ్లే ఉండటం జరిగిందని తెలిపారు. వ్యాపారం సజావుగా సాగడానికి సహకారం అందిస్తున్న మాజీ ఎంఎల్ఎకు సుభాని ప్రతినెలా కమిషన్‌ను పంపడం జరుగుతూ ఉండేదని ఆరోపించారు. 2024 కూటమి ప్రభుత్వం ఏర్పడి, ఎంఎల్ఎగా కావ్య క్రిష్ణారెడ్డి గెలిచిన తరువాత కొంతమంది బాధితులు ఎంఎల్ఎను కలవడం జరిగిందని తెలిపారు. దానిపై విచారణ చేపట్టాల్సిందిగా పోలీస్ అధికారులను ఎంఎల్ఎ ఆదేశించినట్లు తెలిపారు. దానిలో రూ.30 కోట్ల వరకు స్కామ్ జరిగినట్లు సమాచారం ఉన్నదని తెలిసి 29మందిని నిందితులుగా నిర్ధారించి, సుభానిని, యలసిరి బ్రహ్మానందంను అరెస్ట్ చేయడం జరిగిందని, మిగిలిన వారిపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సుమారు రూ.12 కోట్ల వరకు డబ్బులు, ఆస్తులను పోలీసు వారు సీజ్ చేయడం జరిగిందని, కోర్టు ద్వారా ప్రజలకు ఆమొత్తాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ మనీ స్కాం విషయంలో మాజీ ఎంఎల్ఎ ప్రతాప్ రెడ్డి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మట్లాడుతున్న టిడిపి నాయకులు

జనవాసాల మధ్య ట్రాన్స్‌ఫారం వద్దు..



ప్రజాశక్తి-సీతారాంపురం : జనావాసాల నడుమ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం తగదని కోరుతూ శుక్రవారం పడమటి రొంపిదొడ్ల గ్రామంలో సిపిఎం నాయకుడు కోడె రమణయ్య ఆధ్వర్యంలో పలువురు స్థానికులు నిరసన తెలిపారు. విద్యుత్ హెల్పర్, కాంట్రాక్టర్ కుమ్మకై నిబంధనలకు విరుద్ధంగా జనావాసాల నడుమ దౌర్జన్యంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధం చేయడం ఎంతవరకు సబబన్నారు. జనావాసాల నడుమ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో ప్రమాదం పొంచి ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి నిబంధనల ప్రకారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

డోలేంద్ర ప్రసాద్‌కు బెదిరింపులు

- వేమిరెడ్డి అనుచరుల హల్‌చల్

ప్రజాశక్తి-నెల్లూరు ఉదయం ప్రతినిధి

జమీన్‌రైతు సంపాదకులు, సీనియర్ జర్నలిస్ట్ ఎన్.డోలేంద్ర ప్రసాద్‌ను వేమిరెడ్డి అనుచరులు బెదిరించారు. శుక్రవారం చిల్డ్రన్‌పార్కు రోడ్డులోని ఆయన కార్యాలయానికి వెళ్లిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అనుచరులు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, టిడిపి నాయకులు కమలాకర్‌రెడ్డి, గోపిరెడ్డి, కేతం వినోద్‌రెడ్డిలు బెదిరింపులకు దిగారు. రెండ్రోజుల క్రితం సైదాపురం మైనింగ్ విషయమై జమీన్‌రైతు పత్రికలో కథనం వచ్చింది. ఇదంతా అవాస్తవమని వేమిరెడ్డికి క్షమాపణలు చెప్పాలని లేకుంటే బాగుండదంటూ బెదిరింపులకు దిగారు. వచ్చే వారం పత్రికలో రాస్తానని డోలేంద్ర ప్రసాద్ చెప్పినా.. పట్టించుకోకుండా ఆవేశంగా మాట్లాడారు. మరోసారి ఇలా రాస్తే బాగుండదంటూ హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల కోవూరు ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే నెపంతో మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన సంఘటన తెలిసిందే.. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిపై వార్తలు రాశారనే కారణంతో జర్నలిస్టుపై బెదిరింపులకు దిగారు. ఈ పరిణామంతో టిడిపి నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు.

పశువైద్యశాలలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి మర్రిపాడు

మండలంలోని తిక్కవరం పశువైద్య కేంద్రాన్ని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ జయచంద్ర శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశువైద్యశాలలో ఆయన రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు సలహాలిచ్చారు. అలాగే వైద్యశాలలో అందుబాటులో ఉన్న మందులను, పరికరాలను తనిఖీ చేశారు. రైతులు తమ పశువులకోసం వైద్యశాలకు వచ్చినప్పుడు వారికి ఎలాంటి సేవలు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కాలంలో పశువులకు వచ్చే ఏ వ్యాధులకు ఏ టీకాలు వేయాలో సిబ్బందికి వివరించారు. ప్రభుత్వ పథకాల వివరాలను వారికి తెలియజేశారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-కావలి

డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి శంకులవారి తోటలోని అంగన్‌వాడీ కేంద్రాలలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో చిన్నారులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుభాషిణి మాట్లాడుతూ చిన్నారులను బాగా చదివించాలని, విద్యే ఉజ్వల భవిష్యత్తు అని, కిషోర బాలికలకు బాల్య వివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లను గురించి వివరించారు. తదుపరి అంగనవాడీ చిన్నారులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రాజ్యలక్ష్మి, పద్మావతి, కిషోరబాలికలు పాల్గొన్నారు.

ఐరన్ ఓర్ కోసం తవ్వకాలు..

- రెండు మండలాల్లో భారీగా ఇనుప ఖనిజ నిక్షేపాలు
- జిందాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం
- అనుమతులు రద్దు చేయాలని సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-లింగసముద్రం

లింగసముద్రం,వలేటివారిపాలెం మండలాలలో ఇనుప ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని సమాచారంతో జిందాల్ కంపెనీ తరపున నమూనాలను సేకరిస్తున్నారు. పది రోజుల నుండి ఈ రెండు మండలాల పరిధిలో కంపెనీ సిబ్బంది నమూనాలను సేకరించే పనిలో ఉన్నారు. లింగసముద్రం మండలంలోని జె.ఆర్ కండ్రిగలోని కొండ ప్రాంతంలో ఇప్పటికే తవ్వకాలను గత నాలుగు రోజుల నుండి చేస్తున్నారు. సుమారు 170 మీటర్ల లోతున తవ్వకాలు జరిపిన కంపెనీ సిబ్బంది ఈ ప్రాంతంలో నాణ్యమైన ఇనుప ఖనిజ నిక్షేపాలున్నట్లు అనధికారికంగా తెలిపారు. నేషనల్ జియోగ్రఫీ సర్వేలో ఈ రెండు మండలాల పరిధిలో సుమారు 10 గ్రామాల లో ఖనిజ నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఖనిజ నిక్షేమాలు పరిశోధన కోసం మైనింగ్ కు అవసరమైన కాంపోజిట్ లైసెన్స్ ను జిందాల్ కంపెనీకి ఇచ్చారు.గత పది రోజులుగా కంపెనీ సిబ్బంది వలేటివారిపాలెం,లింగసముద్రం మండలాల్లోనే పలు ప్రాంతాల్లో ఉన్న కొండ ప్రదేశాలలో ఖనిజనిక్షేపాలను వెలికి తీసేందుకు వాటి నాణ్యత నిర్ధారణ కోసం డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు.ఈ ప్రాంతంలో లభిస్తున్న ఇనుప ఖనిజం పూర్తిస్థాయిలో నాణ్యతతో కూడి ఉందని నిర్ధారించారు. ఐరన్ ఫోర్ నుండి అధిక శాతం ఇనుమును వెలికి తీసేందుకు ఇక్కడ నిక్షేపాలు ఉపయోగపడతాయని తెలుస్తుంది.మాగ్నటైట్ పిలిచే ఈ ఐరన్ వరకు స్టీల్ పరిశ్రమలో మంచి డిమాండ్ ఉంది. ప్రస్తుతం వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాలలో ఈ నిక్షేపాలు గుర్తించి జిందాల్ కంపెనీకి అవసరమైన అనుమతులను అప్పటి వైసిపి ప్రభుత్వ ఐ యాంలోని ఇచ్చారు.నాణ్యత పరిశోధనల కొరకు అనుమతులు తీసుకున్న కంపెనీ వారు తన సిబ్బందితో ఈ ప్రాంతంలో ఇనుప ఖనిజాల క్షేపాలను గుర్తించేందుకు పనులు ప్రారంభించారు. లింగసముద్రం మండలంలోని ఆర్ఆర్ పాలెం, లింగసముద్రం, తిమ్మారెడ్డిపాలెం, జేఆర్ కండ్రిక పరిధిలో ఉన్న కొండ పోరంబోకు భూములోనూ, ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో ఐరన్ ఓర్ నిక్షేపాలు ఉన్నట్లుగా గుర్తించారు. వలేటివారిపాలెం మండలంలోని చుండి, అయ్యవారిపల్లి, పోలినేని చెరువు గ్రామాల పరిధిలోని కొండలు ప్రభుత్వ భూముల్లో విక్షేపాలు ఉన్నట్లు సమాచారంతో తవ్వకాలను చేపట్టారు.30 అడుగుల లోతులోనే నాణ్యమైన ఇనుప ఖనిజనిక్షేపాలను గుర్తించినట్లు డ్రిల్లింగ్ సిబ్బంది చెబుతున్నారు.జిందాల్ కంపెనీ అనుమతుల మేరకు 150 మీటర్ల వరకే బిల్లింగ్ పండ్లు నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం కంపెనీ వారు 200 మీటర్ల వరకు తవ్వకాలు చేయాలని డ్రిల్లింగ్ సిబ్బందికి సూచించినట్లు వారు తెలిపారు.డ్రిల్లింగ్ చేసిన నమూనాలను ల్యాబ్ పరీక్షల కోసం సిద్ధం చేసి జిందాల్ కంపెనీకి తరలిస్తున్నారు.

రిజర్వ్ ఫారెస్ట్ భూములు పరిస్థితి ఎలా


లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాలలో రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లో కూడా ఐరన్ నిక్షేపాలు ఉన్నట్లు జియోగ్రాఫికల్ సర్వే ద్వారా నిర్ధారించిన జిందాల్ కంపెనీ వాటిపై కూడా దృష్టి సారించినట్లు తెలుస్తుంది. రిజర్వ్ ఫారెస్ట్ లో మైనింగ్ చేయాలంటే అటవీశాఖ అనుమతులు తప్పనిసరి ఈ నేపథ్యంలో కంపెనీ ఏ దిశగా చర్యలు తీసుకుంటుందో చూడాలి.



ఐరన్ ఓర్ కోసం తవ్వకాలు జరుపుతున్న దృశ్యం

హడలెత్తుతున్న ప్రజలు

లింగసముద్రంలోని కొన్ని గ్రామాల పరిధిలో ఐరన్ బోర్ నిక్షేపాలు ఉన్నాయని సమాచారం తెలుసుకున్న ప్రజలను,రైతులను,వ్యవసాయ కూలీలను ఆందోళనకు గురిచేస్తుంది.తమ భూముల్లో కూడా తవ్వకాలను చేపడతారని వారిలో ఆందోళన నెలకొన్నది.దీనిపై సిపిఎం నాయకులు జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిందాల్ కంపెనీ ఇక్కడ ఉన్న నాణ్యమైన ఇనుప ఖనిజ నిక్షేపాలను ఇతర ప్రాంతాలకు తరలించి లబ్ధి పొందాలని లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.ఐరన్ ఓర్ నిక్షేపాల తవ్వకాలు అనుమతులను వెంటనే రద్దు చేయాలని సిపిఎం పార్టీ తరపున వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న నగరపంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ

పంచాయతీ భవన నిర్మాణం పూర్తి చేస్తాం..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

రానున్న ఉగాది నాటికి నగర పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులన్నిటిని పూర్తి చేస్తామని నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని నూతనంగా నిర్మిస్తున్న నగర పంచాయతీ కార్యాలయ భవన మొదటి అంతస్తు స్లాబ్ కార్యక్రమం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2021 వ సంవత్సరం రూ.2కోట్ల నిధులతో ప్రారంభమైన ఈ కార్యాలయ పనులు కొన్ని అనువార్య కారణాలవల్ల ఆగిపోవడం జరిగిందన్నారు. కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చొరవతో కార్యాలయ పనులు వేగవంతం కాగా మొదటి అంతస్తు స్లాబ్ వేయడం జరిగిందన్నారు. రానున్న ఉగాది నాటికి నగర పంచాయితీ కార్యాలయ 3 అంతస్తుల పనులన్నింటినీ పూర్తి చేసి అందించాలని కాంట్రాక్టర్‌ను ఆమె కోరారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణ, వైస్ చైర్మన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్‌ఖాన్, పుట్టా లక్ష్మీకాంతమ్మ, సత్యనారాయణ, మల్లారెడ్డి, ప్రమీలమ్మ, శ్రీదేవి, పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రిని కలిసిన చెంచలబాబు

ప్రజాశక్తి-ఉదయగిరి

రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ కలిసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం నెల్లూరు జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి కొలుసు పార్థసారథిని చెంచలబాబు యాదవ్ నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలవాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా నియోజకవర్గ రాజకీయ అంశాలపై ఇరువురు చర్చించుకున్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వంతో రాష్ట్రానికే కాకుండా జిల్లాకు ఉదయగిరి నియోజకవర్గానికి మంచిరోజులు వస్తున్నాయని మంత్రి చెప్పడంపై చెంచలబాబు యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దుత్తలూరు మాజీ ఎంపిపి శ్రీకుర్తి రవీంద్రబాబు, సుమన్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

In The Court of The Civil Judge (SeniorDivision), Kavali
I.A.No. 327/2024
O.S.NO. 10/2012

Between :
Boddukuru Padmavathi - Petitioner
Vs
Mangalagiri Sri Lakshmi and 4 others -Respondents

To,
R2) **Mangalagiri Suman,** S/o **Seshaiah,** Hindu, aged about 38 years, Employee, R/o D. No. 11-27-12B, Srinivasulu nayudu street, Rama murthy peta, Kavali Town. SPSR Nellore (Dt).
R3) **Mangalagiri Supraja,** W/o **Nattava Vasantha Murali,** Hindu, aged about 42years, Housewife, R/o D.No.11-27-20, Srinivasulu Nayudu street, Ramamurthy peta, Kavali town. SPSR Nellore (Dt), Presently. R/o Venkataramaraja peta(V), Chinthalapalem (Po), Kaluvayi, (M), SPSR Nellore (Dt).

2 వ, 3వ రెస్పాండెంట్లకు నోటీసు

ఈ నంబరున పిటిషనరు / వాది మీ పై U/Or. 1, R-10. R/W sec 151 of CPC ప్రకారము పిటిషన్ దాఖలు చేయగా, శ్రీ కోర్టు వారు 2 వ, 3వ రెస్పాండెంట్స్ అగు మీకు నోటీసు నిమిత్తం **తే30-07-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున మీరు **ఆ దినం పగలు 10.30 గంటలకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు హాజరై, అక్షేపణలు తెలుపు కొనవచ్చును. లేనియెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు,
కె.సురేంద్రరెడ్డి,
పిటిషనరు తరుపు న్యాయవాది,
కావలి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, NELLORE
(In the matter of Estate of Minors: **(1) Dega Moksha Sree** and **(2) Dega Bhaavya Sree** daughter of Late Siva Kishore and aged 12 & 10 years)
G.O.P.No. 383 /2025

Dega Naga Prasoona alias **Pasupuleti Naga Prasoona,** Wife of Late **Siva Kishore,** Indian, aged about 42 years and residing at Gundalammapalem, Kodavalur, Mandalam, Sri Potti Sriramulu Nellore District. ...Petitioner
Vs
Nil ...Respondent

జనరల్ నోటీసు

పై నెంబరున పిటిషనరుకు కుమార్తెలైన **దేగ మోక్షశ్రీ** మరియు **దేగ భావ్యశ్రీ** మైనర్లు అయినందున, మైనర్లకు తమ తండ్రిగారైన **దేగ శివ కిషోర్** తదనంతరం సంక్రమించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిలో ఒక్కొక్కరికి 1/8 వ భాగమును మైనర్లు తరపున ఇతరులకు విక్రయించుటకు అనుమతి కోరుతూ మైనర్లుకు తల్లి / గార్డియన్ అయిన పై పిటిషనరు పై తెలిపిన కోర్టులో **G.O.P.No.383/2025** ను దాఖలు చేసియున్నందున, సదరు పిటిషన్‌పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే14-08-2025** దిన **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE

Sri Potti Sriramulu Nellore registration District, Nellore Sub- Registration, Nellore Municipal Corporation, Pottepalem area, Survey Nos.45/A, 45/B & 46/A, one area, measuring Ac.2.50 Cents in its on Eastern side an extent of Ac.2.00 Cents of land converted into house plots under the name and style of "SANTHI AVENUE" as per layout plan Plot bearing No.16, measuring 26.25 ankanams or 210 Sq. yards of vacant site is within the following **boundaries:- East :** Plot No.25, **South :** Plot No.17, **West :** 30 feet wide Layout Road, **North :** Canal, Within the following boundaries an extent of 26.25 ankanams or 210 Sq.yards of vacant site covered under Plot No.16 in Survey Nos.45/A, 45/B & 46/B of Pottepalem area within the limits of Nellore Municipal Corporation, Sri Potti Sriramulu Nellore District with all easement rights.

T.Manikanta, M.Tech, L.L.M.,
Shaik Javeed, B.Com., L.L.B.,
G.B. Sudhakara Reddy, L.L.B.,
పిటిషనర్లు తరపు అడ్వకేట్స్, నెల్లూరు.